

తాగునీటి సమస్యలపై పరిష్కారం

నవతెలంగాణ -మహమ్మదాబాద్

తాగునీరు సమస్యలపై ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చొరవతో తాగునీరు సమస్యల పరిష్కారం చేయడం జరుగుతుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో త్రాగునీటి సమస్య ఉండడంతో ఎమ్మెల్యే నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో త్రాగునీటి సమస్య ఉండడంతో ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి త్రాగునీరు సమస్యను పరిష్కారం కోసం నూతన బోరును వేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, కంచింపల్లి సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుభద్ర, ఎస్ ఓ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్

1 మంగళవారం 25 జూలై 2023

సీఐలకు అభినందనలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లాల్లో ఎస్ఐగా పని చేస్తూ సీఐల్ గా పదోన్నతి పొందిన సిబ్బందికి ఎస్ పీ కే నరసింహ సోమవారం అభి నందించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన. జిల్లాల 2009 ముగ్గురికి, 2012 ఒక్కరికి బ్యాచ్ కి చెందిన ఎస్సై లకి సర్కిల్ ఇన్స్పెక్టర్ పదోన్నతి పొందిన సైదయ్య, వీఆర్, మోహన్ బాబు వీఆర్ , రామకృష్ణ, సీసీయెస్, బాలకృష్ణ, సీసీయెస్ ఉన్నారని తెలిపారు.

ఆకర్షిస్తున్న అటవీ ప్రాంతం

- భూమికి పచ్చని రంగేసినట్లు
- ఆకుపచ్చని చీర కట్టినట్లు నల్లమల
- సందడి చేస్తున్న శ్రీశైలం హైదరాబాదు రహదారి



నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రెండువైపులా కొండలు మధ్యలో రోడ్డు. ఆ మార్గాన వెళ్తుంటే ఏదో తెలియని ఒక ఆనందం. ఎటు చూసినా పచ్చని చెట్లు ఎక్కడి నుంచో పక్షుల శబ్దాలు, చల్లటి గాలులు ఇలా అడవి నుంచి మనకు కనిపిస్తూ మన ప్రయాణం కొనసాగుతుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నల్లమల అటవీ ప్రాంతం పచ్చని చెట్లతో కళకళలాడుతుంది.

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పదరా అమ్రాబాద్ బల్మూరు లింగాల కొల్లాపూర్ పరిధిలో నల్లమల అటవి ప్రాంతం వ్యాపించి ఉంది. నల్లమల దట్టమైన అటవీ ప్రాంతమే గాక అభయారణ్యంగా దీనిని ప్రకటించారు. పులుల సంరక్షణ ప్రాంతంగా నల్లమలను గుర్తించారు ఈ. ప్రాంతంలో పులులు జింకలు మనుబోతులు తోపాటు నెమళ్ళు పిచ్చుకలు అనేకం మనకు దర్శనమిస్తాయి. శ్రీశైలం వెళ్లే యాత్రికులు నల్లమలను వీక్షించే అనేక పర్యాటక



స్థలాలు మనకు కనిపిస్తాయి.. రంగాపూర్ తర్వాత వచ్చే కుంచోని మూల మొదలుకొని ప్రతాపరుద్రుని కోట మున్ననూరు పరహాబాద్ ఓటువర్లపల్లి ఈగలపెంట దోమలపెంట శ్రీశైలం ప్రాజెక్టు వరకు నల్లమల అటవీ ప్రాంతం వ్యాపించి ఉంది. దట్టమనే అడవిలో ఎత్తైన వృక్షాలు కొండలు గుహలు లోయలు మనకు దర్శనమిస్తాయి. లొద్ది మల్లయ్య సలేశ్వరం మల్లెల తీర్థం తో పాటు అనేక కొండ కోనలు కనిపిస్తాయి. ఈ ప్రాంతాన్ని దశాబ్దాల పాటు నక్సలైట్ల ప్రభావం ఉండేది. నక్సలైట్లు ఉన్న సమయంలో ఇక్కడ అభివృద్ధి అంతగా జరిగేది కాదు.

ఇప్పుడు వారు పూర్తిగా కనుమరుగు కావడంతో పలు ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు. మున్ననూర్ సోమశిల వ్యూ పాయింట్ తదితర ప్రాంతాలలో పర్యాటకుల మనసు హత్తుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. మున్నూరులో సోమశిల లో పర్యాటకుల కోసం ప్రత్యేక విడత గృహాలు ఏర్పాటు చేసి పలు సౌకర్యాలు కల్పిస్తున్నారు. హైదరాబాదు నుండి కల్వకుర్తి డిండి మున్ననూరు అమ్రాబాద్ పదర మీదగా మద్దిమడుగు దట్టమైన అటవీ ప్రాంతం నుండే వెళ్లాల్సి ఉంది. అటవీ ప్రాంతంలో ప్రయానం చేస్తున్నంతసేపు మనసుకు సేద తీరినట్లుగా ఉంటుంది.

కురుస్తున్న వర్షాలతో

నాగర్ కర్నూల్ జిల్లాలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల అటవీ ప్రాంతం పచ్చగా మారింది. వేసవిలో ఆకులు రాలి ఎండిపోయిన చెట్లు సైతం చిగురిస్తున్నాయి. కొండలు కనిపించే అడవి ప్రాంతంలో గుబురుగా చెట్లు పెరిగి కొండలకు చెట్లతో కప్పేసినట్లుగా కనిపిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో టేకు నల్లమద్ది అటవీ వేప చింత మామిడి నల్ల నేరేడు తదితర మూడు వేల రకాల చెట్లు ఉన్నాయి. ఆయుర్వేద ఔషధాలకు పనికొచ్చే మొక్కలు సైతం ఇక్కడ అధికంగా ఉన్నాయి. భారత ఆయుర్వేద శాస్త్ర అభివృద్ధికై ఇక్కడి మొక్కల ద్వారానే ప్రయోగాలు చేస్తారని సమాచారం. మొక్కల పెంచడం ద్వారా ఆయుర్వేద ఔషధ మందులను తయారుచేసి ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

లూటీ చేస్తున్న మాఫియా

నల్లమల్ల అటవీ ప్రాంతం మొత్తాన్ని కొంతమంది నాయకులు మాఫియా చేత లూటీ చేస్తున్నారు. వేటాడిన జంతువుల పండ్లు గోర్లు చర్మాన్ని ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. ఇక అత్యంత విలువైన టేకు నల్లమద్ది తో పాటు విలువైన కలపను నరికి పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. మాఫియా ఆగడాలకు ఇక్కడ ఔషధ మొక్కలు సైతం లేకుండా పోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విచ్చలవిడి మాఫియాను నియంత్రణ చేయాలని పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు .

ప్రపంచంలో మనం కొన్ని కొన్ని పరిసరాలకు వెళ్ళినప్పుడు వాటిని వదిలిపెట్టి రాలేం. అక్కడ ఉన్న వాతావరణం ప్రజలు చూపించే ప్రేమ, ఆప్యాయతలు చుట్టుపక్కల ఉన్ననీరు అందమైన పక్షుల కిలకిలరావాలు, పరిసరాల్లోని ఆహ్లాదకరమైన వాతావరణం మనల్ని కట్టిపడేస్తాయి. అలాంటి ప్రాంతాలకు లాంగ్ డ్రైవ్ వెళ్తే ఆ అనుభవం. జీవితంలో ఎల్లప్పుడూ... జ్ఞాపకం ఉంటుంది. కుటుంబ సభ్యులంతా కలిసి వెళ్ళిన టూర్లు తక్కువే అయినా వాటిని మర్చిపోలేము. అలాంటిదే ఈ ప్రాంతం కూడా. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతం అందాలు మనల్ని కట్టిపడేస్తాయి. అచ్చంపేట నుండి మనం బయలుదేరితే రంగాపూర్ ఊరు బయట నుంచి దాదాపుగా 100 కిలోమీటర్లు మొత్తం నల్లమల్ల అడవిలోనే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. మున్నూరు నుండి మరో 70 కిలోమీటర్లు మద్దిమడుగు సైతం అడవిలోనే ప్రయాణం చేయాలి.




కొనసాగుతున్న స్కూల్ స్వీపర్ల సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తమ హక్కులు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్లు చేపట్టిన సమ్మె 29వ రోజుకు చేరింది. సోమవారం టిటిడి కళ్యాణ మండపం ముందు జరిగిన రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర అధ్యక్షుడు ఘటన మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం స్కూల్ స్వీపర్ల వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, మరణించిన స్థానంలో వారి వారసులకు నియమ పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నిరాహార దీక్షలు చేస్తున్న పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. నెలకు 1623 రూపాయలు మరియు 4000 అంత తక్కువ వేతనాలతో భారతదేశంలో ఏ రంగంలో కూడా ఇంత తక్కువ జీతం లేదని వారు విమర్శించారు. ఎంతోమంది స్వీపర్లు చాలిచాల వేతనాలతో ఆరోగ్యం చిదించి చనిపోవడం జరిగినది వారు తెలిపారు. తక్కువ జీతం ఏ రంగంలోనైనా ఈ జీతం లేదు వాళ్లకు కనీస వేతనం 27,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమాల్లో వనపర్తి జిల్లా అధ్యక్షులు బాలగౌడ్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు చంద్రాయుడు, బాలనాగయ్య, రత్నమాల, వెంకటమ్మ, బాలరాజు, విజయ్ కుమార్ ,నర్సింలు, వెంకటేష్ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి శ్రద్ధాంజలి



మహమ్మదాబాద్ : మండల పరిధిలోని వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చంద్రారెడ్డికి ముగ్గురు కూతుళ్లు మూడవ కూతురు శ్రీలక్ష్మి మండల కేంద్రంలోని అంజలి వ్యాలీ పాఠశాలలో నర్సరీ చదువుతుంది ఆదివారం మధ్యాహ్నము హైదరాబా దులోని చంద్రారెడ్డి అన్న ఇంటికి భార్య భర్తలు పిల్లలతో పాటు కలిసి వెళ్లారు. బుద్వేల్ దగ్గర రైలు రైలు దిగుతున్న క్రమంలో తల్లి దగ్గర నుండి చిన్నారి జారి రైలు పట్టల మీద పడి అక్కడికక్కడే మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా విలపించారు. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీలక్ష్మి శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోన్ చన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

' ఎస్సీ వర్గీకరణ అంతిమ పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలి'



మిడ్జిల్ : మాదిగలు మాదిగ ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని మాదిగ మాదిగ ఉపకురాలు ఎస్సీ వర్గీకరణ ఆశయ సాధనలో అంతిమ పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని ఎమ్మార్పీ ఉమ్మడి పాలమూరు జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30 న జడ్చర్ల కు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ మాదిగల విశ్వరూప సన్నాహక సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు చివరి వారంలో హైదరాబాదులో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసభ జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఇంటికి తాళం వేసి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చే అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత సాధించుకునే ఆశయ సాధనలో అంతిమ యుద్ధానికి మాదిగ సమాజం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి నేతలు ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాటలు చెప్తున్నారే గానీ చేతల్లో చిత్తశుద్ధి చూపడం లేదని అన్నారు. పది యేళ్ల దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారం కలిగి ఉండి కూడా వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో పెట్టకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని మాదిగలతో పాటు ఇతర కులాల ప్రజలూ నమ్మరు అని ,కనుక తక్షణమే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మిడ్జిల్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, మావిల్లా వెంకటయ్య, ధనరాజ్ రాజు, వంశీ,రాజు,రామ్, బాలస్వామి, వెంకటేష్,ఉషయ్య,రాజు, అంజి, నారాయణ,బాలమణి, వెంకటమ్మ సుఖమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటు హక్కు కలిగి ఉండాలి

కందనూలు : నాగర్ కర్నూలు ఐడిఓసి ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎం ఓటింగ్ అవగాహన కేంద్రంలో సోమవారం ఎన్నికల ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై 15 మంది ట్రాన్స్ జెండర్లకు ఎన్నికల తహసిల్దార్ జాకీర్ అలీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ ఓటర్లకు నమూనా ఓటింగ్ యంత్రం (ఈవీఎం)పై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ లు పని చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఎ ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల తహసిల్దార్ జాకీర్ అలీ మాట్లాడుతూ....ప్రతి ట్రాన్స్ జెండర్ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు.భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ట్రాన్స్జెటర్ లందరూ తమ తమ నియోజకవర్గాల్లోని మండలాల్లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల తాహసీల్దార్ జాకీర్ అలీ, నయాబ్ తహసిల్దార్ రఘు, ట్రాన్సిడర్లు సోహి, సింధు, కుమారి, కృష్ణవేణి, రామ లక్ష్మమ్మ, చిన్నమ్మ, నికిత, కరిష్మా, మల్లికా ఈవీఎం అవగాహన కేంద్రం నిర్వాహకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి..

ఊరుకొండ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023-24 సంవత్సరంలో పండ్ల తోటల పెంపకానికి ఈనెల 31వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ సూచించారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, చిన్న మరియు సన్న కారు రైతులు.. 5 ఎకరాల లోపు ఉన్న పట్టదారులు. (మొత్తం కుటుంబ సభ్యులది కలిపి). ఉపాధి జాబ్ కార్డు కలిగిన వారు. బోరు బావి కలిగి ఎలక్ట్రిసిటీ ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తులు.. రైతు దరఖాస్తు పత్రం,, పట్ట పాసుబుక్కు జిరాక్సు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్సు, ఆధార్ కార్డు జీరాక్సు, ఉపాధి జాబ్ కార్డ్ జీరాక్సు, పాన్ కార్డు జీరాక్స, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (3), గ్రామపంచాయతీ తీర్మానం, తీసుకుని జీరాక్సులతో మీ గ్రామ పంచాయతీ సెక్రటరీ లేదా ఏఈఓ లేద. ఏపీఓకి సమర్పించాలని సూచించారు.

'అంగన్వాడీ కేంద్రాన్ని వెంటనే మెరుగుపరచాలి '

కందనూలు : అంగన్వాడీ కేంద్రాన్ని వెంటనే మెరుగుపరచాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణ అన్నారు. బీఎస్ఎఫ్. ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లోని మూడో వార్డులో ఉన్నటువంటి దేశిటికల ప్రభుత్వ పాఠశాలను ,అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలోని పైకప్పు లోపలి భాగంలో పెచ్చులూడికింద పడడం వల్ల విద్యార్థులు ఉపాధ్యాయులు ఎప్పుడు కూలిపోతుందోనని భయం దోళనలో ఉన్నారని తెలిపారు.కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తానని చెప్పి, చూయలేదని తెలిపారు. కాబట్టి తక్షణమే పాఠశాల సమస్య, అంగన్వాడి కేంద్రంలోని ఈ సమస్య లను పరిష్కరించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, అంగన్వాడి ఆయా కవిత, పరమేశ్వర్, కళ్యాణ్ ,ప్రవీణ్, రమేష్ ,రవికుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

' బాధితులకు తక్షణమే న్యాయం జరగాలి '



మహబూబ్ నగర్ : జిల్లాలో బాధితులందరికీ పోలీస్ శాఖ తరపున తక్షణమే న్యాయం జరగాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 15 ప్రజా ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు పోలీస్ స్టేషన్లో అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

' ప్రభుత్వ పాఠశాల స్వీపర్లకు వేతనాలు పెంచాలి '

నవ తెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి గౌడ్, అర్జున్ ,మామదల్లి రామస్వామి, నారాయణ గౌడ్ ,వెంకటయ్య గౌడ్ నారాయణ నిరంజన్, పుల్లయ్య, జయమ్మ, నారాయణ, ఈశ్వరమ్మ రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

30న పాలమూరులో ప్రజాబేరి

కొల్లాపూర్: కొల్లాపూర్ లో జరిగే పాలమూరు ప్రజా బేరిని విజయవంతం చేయండని కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజక వర్గం. కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభను కొల్లాపూర్ నియోజక వర్గం ప్రజలు అభిమానులు కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రంగినేని జగదీశ్వరుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్ కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీటింగ్ పరుశురాం నాయుడు టౌన్ అధ్యక్షుడు కాంతారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాము ముకుడిగుండం గ్రామ అధ్యక్షుడు నాగన్న రాజేష్ నాయుడు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం లు ఇవ్వాలి

మహబూబ్ నగర్ : అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో టీటీడీ కళ్యాణ మండపం వద్ద బిజెపి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి. జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి .క్రిస్టియన్ నాయక్. పి. సత్యం. ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశ అధ్యక్షులు ఎస్. పాండురంగారెడ్డి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి .పడాకుల బాలరాజు. ఎగ్గని నర్సింలు. ఎన్ పి వెంకటేష్ .సుదర్శన్ రెడ్డి .రవీందర్ రెడ్డి. అసెంబ్లీ కన్వీనర్లు అచ్చు గట్ల అంజయ్య .కురువ రమేష్. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ వేణి. యాదమ్మ .లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

యాదవ గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ - ఉప్పునుంతల

యాదవుల ప్రధాన డిమాండ్ల సాధనకై యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 8న హైదరాబాద్ ఇంది రాపార్కు వద్ద నిర్వహించే యాదవ గర్జనను విజయ వంతం చేయాలని మంగళవారం ఆర్అండ్బి గెస్ట్ హౌస్ కల్వకుర్తి పట్టణంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్,ఉప్పునుంతల మండల అధ్యక్షులు దుడ్డు శ్రీను యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం యాదవ గర్జన పోస్టర్ల ఆవిష్కరణకు జాతీయ నాయకులు,రాష్ట్ర నాయకులు వస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని జిల్లా,అన్ని మండలాల యాదవ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

జడ్చర్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

జడ్చర్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలి జడ్చర్ల మున్సిపాలిటీలో రూ.35 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని తొమిదేళ్ల క్రితనికి ఇప్పటికి బేరీజు వేసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు. అన్ని వార్డుల్లో 100 శాతం సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. రూ.35.00 లక్షలతో జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులోని క్రిస్టియన్ కాలనీలో సీసీ డ్రైన్, 11వ వార్డు లోని బొడ్రాయి వద్ద చేపట్టనున్న సిసి రోడ్డు, ఎనిమిదో వార్డు హౌసింగ్ బోర్డ్ లో ఉర్దూఘర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 9 ఏళ్లలో పల్లెల్లో పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగైందన్నారు. మౌలిక వసతులు కూడా పెరిగాయని చెప్పారు. గ్రామపంచాయతీలో ,మున్సిపాలిటీల్లో నిత్యం చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలతో పారిశుద్ధ్యం మెరుగైందన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబం ఏదో ఒక రూపంలో సర్కార్ నుంచి సంక్షేమ ఫలాలు పొందుతుందన్నారు. ప్రజలు గత 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గమనించాలనిపనిచేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు.



ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, మున్సిపల్ కమిషనర్ మహమూద్,జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, శశికిరణ్, జ్యోతి కృష్ణారెడ్డి, మహేష్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, రఘుపతి రెడ్డి, దోరేపల్లి రవీందర్, పట్లోళ్ల నాగిరెడ్డి, రామ్మోహన్, ఇర్ఫాన్, మరియు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవ తెలంగాణ - మిడ్జిల్

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ప్రభుత్వ పథకాలు పేదలందరికీ అందించే బాధ్యత కార్యకర్తల పైన ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి సీఎం సహా నిధి చెక్కులను బొయిన్ పల్లి గ్రామానికి చెందిన భారతి 32,000, సంతోష్ కు 20,000 వేముల గ్రామానికి చెందిన అంజమ్మకు 26,500, మంగళి గడ్డ తండాకు చెందిన శారదాకు36,000, చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి. బరిగెలసుదర్శన్, జెడ్పీటీసీశశిరేఖాబాలు ,సర్పంచ్ లసంఘం అధ్యక్షుడు జంగారెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనువాస్ గౌడ్, %జూఖఎం% చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త,సర్పంచ్ లు నారాయణ్ రెడ్డి,రాధిక రెడ్డి,మధుసూధన్ రెడ్డి, రమేష్ నాయక్ ,మాజి సర్పంచ్ రఫీ, ఉపసర్పంచ్ పద్మ మల్లయ్యా మండల నాయకులు జగన్ గౌడ్ భీమ్ రాజ్ ,బంగారుసురేష్,సుకుమార్ జగన్ గౌడ్,గోపాల్ ముదిరాజ్ ,సత్యం గుప్త, నరేష్ గౌడ్,బద్రయ్య ప్రేమ్ కుమార్,వెంకటయ్య నర్సింహ వెంకటయ్య,దేవరాజ్,మల్లేష్ బిక్షపతి,రవీంద్రా, భాస్కర్ చారి,నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతం అమలు చేయాలి

- పంచాయతీ కార్మికుల బిక్షాటన
- బాలానగర్ మండల కేంద్రం లో వినూత్న కార్మికుల నిరసన
- బతుకమ్మతో ర్యాలీ,





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 19 రోజు సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు చెవులలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు ఈ సమ్మెకు మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాలలో నిత్యం గ్రామాన్ని శుభ్రపరుస్తూ గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడంలో వీరి యొక్క పాత్ర అమోఘమైందన్నారు.అలాంటి కార్మికులు కనీస వేతనాలు ఇవ్వాలని, సమ్మెలు చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఎప్పుడో 2011లో చేసిన జనాభా లెక్కల సర్వే ఆధారంగా ఇప్పుడు గ్రామాలలో గ్రామా పంచాయతీ కార్మికులను ఏర్పాటు చేయడం చాలా సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి జనాభా కనుగొనగా కార్మికులను పెంచాలన్నారు. తక్షణమే కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పాండు,మండల అధ్యక్షుడు బాలనాగయ్య, ఆంజనేయులు, సంతోష, నాగప్ప, ఏం చిన్నయ్య,కొండప్ప, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో గత 19 రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ పంచాయతీ కార్యదర్శులు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధర్పల్లి బాలకృష్ణయ్య మాట్లాడుతూ 19 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సమంజసం కాదని అన్నారు గ్రామాలలో పారిశుధ్యంలో భాగంగా ఎప్పటికప్పుడు గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో మేము కీలకపాత్ర పోషిస్తున్నామని అన్నారు 9500 జీతంతో కుటుంబాలు గొడవ లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతం సరిపోవటం లేదన్నారు తొలగించాలని కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని ఆరోగ్య భీమా శానిటేషన్ కిట్లు అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మిడ్జిల్ :గ్రామపంచాయతీ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో అంబేద్కర్ భవన ఎదుట వినుత నిరసన చేపట్టారు. గ్రామపంచాయతీ వర్కర్ల లేక గ్రామాలలో పారిశుద్ధ పనులు నిలిచిపోయి ప్రజలు అంటురోగాల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, నరసింహ, బాలస్వామి, ఊశయ్య వెంకటేష్, భాగ్యమ్మ ,రాములమ్మ, మంగమ్మ వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని19 రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద కూడా చేశారు తమ సమస్యలను నేటికీ ఎవరు పరిష్కరించకపోవడంతో తమ బతుకులు దుర్భరంగా పంచాయితీ కార్మికులు బాలానగర్ మండల కేంద్రం లో సోమవారం ర్యాలీగా వెళ్లి ఎంపిడిఓకి వినతి పత్రం ఇచ్చారు.





లక్ష్మీ సెహగల్ జీవితం ఆదర్శనీయం

నవపర్తి : స్వాతంత్ర పోరాటంలో పనిచేస్తూ 5వేల మంది మహిళలని సైన్యంగా ఏర్పాటు చేసిన ఘనత లక్ష్మీ సెహగల్ అని, యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీ సెహగల్ 11వ వర్ధంతి రామునగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పనిచేస్తూనే విదేశీ వస్తువులను బహిష్కరించారని, మద్యపానాన్ని నిషేధించాలని ఉద్యమానికి నాయకత్వం వహించారని, డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. లక్ష్మీ సెగల్ ఒక సంవత్సరం జైలు జీవితాన్ని బర్మాలో అనుభవించారన్నారు. అనంతరం రాష్ట్రపతికి పోటీ చేసిన ఘనత దక్కిందన్నారు. నేటి ప్రభుత్వాలు పాలకులు, నిరుద్యోగం పేదరికం దరిద్రం పెంచుతున్నాయే తప్ప ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. వాటిని అరికట్టడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల ,రేణుక, కవిత, సువర్ణ, శ్యామల, అలివేల, అరుణ పాల్గొన్నారు.



నిరంకుశ పాలన నిలబడదు

- కార్మిక వర్గ పోరాటాలతోనే హక్కుల సాధన
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య

వనపర్తి : ప్రపంచంలోని ఏ దేశంలోనైనా నిరంకుశ నియంతృత్వ పాలన ప్రజాస్వామ్యంలో నిలబడలేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రస్తుత రాజకీయాంశాలపై వివరించారు. దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక నియంతృత్వ పాలన కొనసాగుతోందని ఘాటుగా విమర్శించారు. అందుకు ఉదాహరణలే గుజరాత్, మణిపూర్ సంఘటనలే నిదర్శనమన్నారు.



పెట్టుబడిదారి వ్యవస్థలో ప్రజాస్వామ్యం కూనీ అవుతుందన్నారు. దోపిడీ వర్గం అరాచకాలు పెరిగేకొద్దీ దేశ ఆర్థిక ప్రగతి కుంటుపడుతుందన్నారు. అలాంటిదే నేడు భారతదేశంలోనూ కొనసాగుతోందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మతఛాందసవాదుల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండా పోతుందని విమర్శించారు. సభ్య సమాజం తలదించుకునేలా మహిళలను వివస్త్రలను చేసి వేలమంది మధ్యలో నడిపించడం, హింసిచడం, అత్యాచారాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఈ ఘటన భారతదేశానికి తలవంపులు తెచ్చిందన్నారు. ప్రపంచ దేశాల్లో జననీరాజనం పలుకుతున్నారని చెప్పుకుంటున్న మోదీ అనుచరగణం దేశంలో శాంతి భద్రతలు దెబ్బతింటుంటే విదేశీ పర్యటనలు చేయడం ఆయన పైశాచికానందానికి పరాకాష్ట అన్నారు. నిన్న జరిగిన మణిపూర్ ఘటన నుంచి కేరళ, గుజరాత్, కలకత్తాలో జరుగుతున్న మత ఘర్షణలకు వరకు మోడీ ప్రభుత్వ అండదండలు ఉన్నాయన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగిస్తుంటే పట్టించుకోని ముఖ్యమంత్రి అల్లరిమూకలకు కొమ్ముకాస్తూ రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో కమ్యూనిస్టుల ప్రభావం ఉన్నంతవరకూ వర్గపోరాటాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. భూస్వామ్య వర్గం కార్మిక వర్గ పోరాటాలకు వ్యతిరేకమని, అయినా పోరాడి హక్కులను సాధించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాజ్యాంగ యంత్రాంగం పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా ఉంటుందన్నారు. పెట్టుబడిదారీ



వ్యవస్థలో కార్మిక శక్తి ఏకమైతే రాజ్యాలు కూలిపోతాయన్నారు. దేశంలో బీజేపీకి నూకలు చెల్లాయని, లౌకిక శక్తులతో కలిసి ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. కులం, మతం ప్రాతిపదికన ఓట్లడిగే నాయకులకు ఓటుతోనే సమాధానం చెప్పేలా ప్రజలను చైతన్యం చేయాలని ఆయన సూచించారు. కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం ద్వారానే తమ ప్రభావాన్ని చాటుకోగలుగుతారని చెప్పారు. రాబోయే రోజుల్లో మణిపూర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్, కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, జీ.ఎస్.గోపి, లక్ష్మి, మేకల ఆంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

వనపర్తి : ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్‌లో ఫిర్యాదుదారుల నుండి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ రోజు మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తనతో సంప్రదించాలని, అంతే తప్ప పెండింగ్ పెట్టడానికి వీలు లేదని ఆదేశించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఉపాధి హామీ ద్వారా జిల్లాలో పళ్ళ తోటల సాగుపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. చిన్న సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు అందరూ అవగాహన



కల్పించేందుకు తనవంతు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. డీఆర్‌డీఓ పీడీ నర్సింహులు, సీపీఓ వెంకటరమణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు అందరూ ప్రజావాణిలో పాల్గొన్నారు.

'గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి'

నవతెలంగాణ -వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె సోమవారానికి 19వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వేతనాలు పెంచాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు ఉదయం లేస్తే గ్రామాలలో డ్రైనేజీలు, రోడ్లను శుభ్రం చేస్తూ, కరెంటు వీధి బల్బులు వేస్తూ, మంచినీటి సౌకర్యం కోసం మోటార్లను ఆన్‌ఆఫ్ వంటి పనులన్నీ చేస్తారన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మీరందరూ ఏదో పనిలో నిమగ్నమై ఉంటారన్నారు. సమయానికి తిండి తినక పనులు చేస్తున్నా చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నా యన్నారు. వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఆర్‌సీ జీఓ నెంబర్ 60, ప్రకారం సఫాయి కార్మికులకు రూ.15,600, కారోబార్ బిల్ కలెక్టర్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాద భీమా రూ.10లక్షలు, సాధారణ మరణానికి రూ.5లక్షలు భీమా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

వీపనగండ్లలో : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ చారి అన్నారు. కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 19రోజులుగా సమ్మె కొనసాగుతుంది. సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచా



యతీ కార్మికులు వెంకటమ్మ, నారమ్మ, కృష్ణయ్య పాల్గొన్నారు.

పానగల్‌లో : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల నిర్వహిస్తున్న 19వ రోజు సమ్మెను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దేవేందర్ సోమవారం సందర్శించి, సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల సమస్యపై మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సీఐటీయూ అనుబంధం నాయకులు, శివరాజు, నాగన్న, జేఏసీ నాయకులు సుబ్బయ్య, సంఘం మండల నాయకులు, సుగ్రీవుడు బాలస్వామి, కురుమయ్య హరిజన అయ్యా ఆదిస్వామి, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొత్తకోటలో : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి పదకొండు పీఆర్‌సీలో నిర్ణయించిన వేతనము రూ.19వేలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ నాయకులు బొజ్జన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోటలో జరుగుతున్న గ్రామపంచాయతీ సమ్మె సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కరీం, గోపాల్, రాములు, బాలయ్య, వెంకటేష్, బాలరాజు, హన్మంతు, సహదేవుడు, శివ, అంజి, పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



పెబ్బేరు : అక్రమ వ్యాపారాలకు అనేక మార్గాలను వెతుకుకుంటున్నారు వ్యాపారులు. జాతీయ రహదారిపై యదేచ్ఛగా ఇలాంటి వ్యాపారాలు సాగిస్తున్న వాహనాలు వెళ్తుంటాయి. తాజాగా పెబ్బేరు మండల కేంద్ర సమీపంలోని జాతీయ రహదారి కర్నూలు బైపాస్ దగ్గర సోమవారం ఉదయం పోలీసులు డిప్యూటీ తహసీల్దార్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలో భాగంగా కూరగాయల ఖాళీ బాక్సులతో వెళ్తున్న (ఏపీ31 టీఏ9799) నెంబర్ గల టాటా టెంపో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అసలు స్వరూపం బయటపడింది. ఎస్ఐ జగదీష్‌రెడ్డి అందించిన వివరాల ప్రకారం బాలనగర్ మండలానికి చెందిన గోపాల్ నాయక్ అనంతపూర్ జిల్లా ధర్మవరంలో నివాసం ఉంటున్నాడని, అతను కర్నూల్ నుండి బాలనగర్ ప్రాంతానికి అక్రమంగా రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పైన కనిపించడానికి కూరగాయల ఖాళీ బాక్స్‌లు వేసుకొని, వాటి కింద దాదాపు 40క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పక్క సమాచారంతో వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని గోపాల్ నాయక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మణిపూర్ అత్యాచార నిందితులను ఉరితీయాలి

వనపర్తి : మణిపూర్ గిరిజన మహిళల అత్యాచార నిందితులను బహిరంగంగా ఉరితీయాలని, మహిళల ప్రజల మానప్రాణాలను కాపాడలేని సీఎం, పీఎం నైతిక బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనలపై సోమవారం వనపర్తిలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం అమానుషమన్నారు. అది మరవక ముందే ఇప్పుడు మొత్తం ఏడు మందిపై అత్యాచారం జరిగినట్టు వార్తలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, మహిళా సమాఖ్య నాయకులు శోభారాణి, అక్కమ్మ, నాగమ్మ ,జ్యోతి, చంద్రమ్మ, సాయమ్మ, బీసన్ బీ, నూరన్ బీ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



వనపర్తి : మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ కార్మికులు వనపర్తి జిల్లాలో 350 మందికి పైగా పని చేస్తున్నారని మెగా, గజ, చల్లా కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలు కావడంలేదని విమర్శించారు. నెలకు కేవలం 9500 ఇచ్చి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారన్నారు. కార్మికుల కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని గంటలు పెంచి 12 నుండి 15 గంటల వరకు పని చేయించుకుంటున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కొందరికి పీఎఫ్ ఈఎస్ఐ జీతాలలో కట్ అవుతున్నాయని, కానీ ప్రభుత్వానికి చెల్లించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ చేయాలని వారాంతపు, పండుగ సెలవులు అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మిక సంఘం వనపర్తి జిల్లా (సిఐటియు అనుబంధం) అధ్యక్షులు సత్యనారాయణ, మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామన్ గౌడ్, నాయకులు బీసన్న, కురుమయ్య, జానకిరామ్, నవీన్, రమేష్, శివ, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 13 ఫిర్యాదులు

వనపర్తి రూరల్ : జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 13 ఫిర్యాదులు అందాయని జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు 2, భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులు 8, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు 3 వచ్చాయని తెలిపారు

నేడు మండలాల్లో సీపీఎం నిరసన

వనపర్తి : మణిపూర్ ఘటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో మంగళవారం అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మణిపూర్ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని వియజవంతం చేయాలని కోరారు.

టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థి సంఘ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం, హిందీ పండిట్, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని, విద్యార్థినులకు వేరుగా మూత్రశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత ఉన్నత అధికారులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో ప్రదీప్, జగదీష్, సురేష్, పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ కరపత్రం విడుదల

పెబ్బేరు : దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ కరపత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ విడుదల చేశారు. సోమవారం పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించిందని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈనెల 29న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవనంలో నిర్వహించే ఆత్మగౌరవ సభ విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు, కాటమోనిపార్వతి మహేందర్ గౌడ్, మేకల సుమతి ఎల్లయ్య, కార్పాకుల సువర్ణ వెంకట్ రాములు, పద్మ వేణు, మహిళ సంఘం అధ్యక్షురాలు జ్యోతి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ నాగిరెడ్డి, దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి నలవాల విజయ్ రాష్ట్ర నాయకులు పెద్ది గారి స్వామి, జిల్లా నాయకులు మిద్దె రాములు, రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు గాడిమూడి మన్యం, ఉపాధ్యక్షులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తల్పునూర్‌లో రోడ్డుపై వరి నాట్లు

రేవల్లి : మండల పరిధిలోని తల్పునూర్ గ్రామంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు నిత్యం ప్రయాణించే ప్రధాన రోడ్డు తల్పునూర్ బస్టాండ్ నుంచి కిలోమీటర్ మేర వానకు రోడ్డు బురద నీళ్లతో గుంతల మయమైంది. వారం రోజులుగా కురుస్తున్న వానలకు మురికి నీళ్ల రోడ్లపై మళ్లడంతో రాక పోకలకు ఇబ్బందిగా మారిందని, రోడ్డుపైన పిల్లలు స్కూల్ వెళ్ళడానికి, గ్రామస్తులు ప్రయాణించడానికి విలులేకుండా పోయిందని వాపోయారు. గ్రామస్తులు బస్టాండ్ దగ్గర రోడ్డుపై ఉన్న గుంతలలో వరి నాటుతూ నిరసన తెలిపారు. దీనిపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్‌ని వివరణ కోరగా గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా తొందరగా పనులు చేయిస్తానని తెలిపారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లి దగ్గర గల ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ, పరిశ్రమల శాఖ మాత్యులు కల్వకుంట తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు కొమ్ము లక్ష్మి ఆధ్వర్యంలో పుట్టిన పిల్లలకు, 50మంది మహిళలకు స్వెటర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కావలి మధులత, సూపరిం టెండెంట్ నరేందర్, డాక్టర్ రాజ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అరుణకుమారి, హెచ్‌ఓడీ, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో : తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కే.తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆత్మకూరు పురపాలక సంఘ ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల, పట్టణ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం అమరచింతలో మున్సిపల్ చైర్మన్ స్వగృహంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, పోషన్న, రేచింతల సీపీసీఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కరే్శీను, జానకిరాములు, రియాజ్, దండు శ్రీనివాసులు, గడ్డమీద శ్రీనివాసులు, గోపాల్, మండల, పట్టణ అధ్యక్షులు రమేష్, నర్సింహులు గౌడ్, కలం పాషా, ఏ.రాజు, రఫి, మహిపాల్, లక్ష్మణ్, పాల్గొన్నారు.

పెబ్బేరులో : మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కే.తారక



రామారావు జన్మదిన వేడుక సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి కేక్ కట్ చేశారు. అనంరతం పీజేపీ క్యాంప్ పార్క్ దగ్గర మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, పార్వతి మహేందర్ గౌడ్, అశ్విని సత్యనారాయణ, పద్మ వేణుయాదవ్, మేకల సుమతి ఎల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా కొత్తకోట పట్టణ చౌరస్తాలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణ పురవీధుల్లో ఫుట్‌పాత్ వ్యాపారస్తులకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పంపిన గొడుగులను పంపిణీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబురెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనుజి ఆధ్వర్యంలో హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే రోష్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులు న్యాయవాది హలీం ప్రభుత్వ మైనార్టీ కళాశాలలో 3 కంప్యూటర్లు కళాశాలకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, కౌన్సిలర్లు తిరుపతి, పండ్ల రాములు, రామ్మోహన్ రెడ్డి, సంధ్య రవీందర్ రెడ్డి, అయ్యన్న, రైతు సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయణ, సుభాష్, నెహ్రు, కిరణ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్ల డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తెస్తాం

వనపర్తి : స్వీపర్లకు కనీస వేతన చట్టం అమలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. రిలే నిరాహార దీక్షల సందర్భంగా సోమవారం వనపర్తి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వీపర్లు ధర్నా చేసి లోక్నాథ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష మాట్లాడారు. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ వినతిపత్రం ఆధారంగా జిల్లా ప్రజా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఖాజా పాషా, శాంతన్న, గోపాల్ గౌడ్, కురుమన్న, బాలస్వామి, చెన్నయ్య శోభ రాణి, అక్కమ్మ, గీత, సాయమ్మ , బీజన్, తదితరులు ఉన్నారు.

ఏఐవైఎఫ్ మద్దతు...

హక్కుల కోసం స్వీపర్ల పోరాటంలో ఏఐవైఎఫ్ అండగా ఉంటుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్ అన్నారు. పక్షం రోజులుగా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వీపర్ల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. స్వీపర్ల రాష్ట్ర వ్యాప్తంగా పోరాటానికి ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, కార్యదర్శి ఖాజా పాషా, నాయకులు ఖయ్యూం, రషీద్, బాలస్వామి, కురుమన్న, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు

కమిషనర్‌కు వినతి

కొత్తకోట : పట్టణ కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు డబ్బాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో మున్సిపల్ సిబ్బంది డబ్బాలను తొలగిస్తున్న క్రమంలో డబ్బాలో వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులు తమ డబ్బాలను తొలగిస్తే 18 కుటుంబాలు వీధిన పడతాయంటూ ప్రాధేయపడ్డారు. సోమవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ భీమన్న నాయుడు ఆధ్వర్యంలో చిరువ్యాపారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు డబ్బాలను తొలగించొద్దంటూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హెూటల్ నాగన్న, శీను తిరుపతి యాదవ్, వెంకటయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

నవతెలంగాణ కందనూలు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 166 వినతులు స్వీకరించారు. అందులో 120 దరఖాస్తులు ధరణివి కాగా 46 దరఖాస్తులు గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదనపు కలెక్టర్ ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను విని సావధాన సమాధానాలను ఇస్తూ ప్రతి ఫిర్యాదుదారుడి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట..

- మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి..

నవతెలంగాణ- వెల్దండ

టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని పోతే పల్లి గ్రామంలో ముగిసిన పిపిఎల్ క్రికెట్ టోర్నీ విజేతలకు మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాసింగ్ తో కలిసి ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మొదటి విజేత పోతే పల్లి బ్లూ వారియర్స్ కు రూ15వేల నగదు, షీల్డ్ , రెండవ విజేత బ్లాక్ స్కాట్ట్ కు రూ . 10 వేల నగదు , షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని , ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి లోను కాకుండా మరోసారి క్రీడల్లో పాల్గొని గెలుపొందేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు తన నైపుణ్యతను ప్రదర్శించుకునేందుకు గ్రామీణ క్రీడా పోటీలు దోహదపడుతాయని ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించిన నిర్వాహకులు తగుళ్ల అంజి మాస్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్మిక సంఘం నాయకుడు ఆనంద్ కుమార్ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ , టిఆర్ఎస్ నాయకులు జంగయ్య యాదవ్ , సర్పంచులు రామకృష్ణ , శంకర్ నాయక్ , రాజశేఖర్, నారాయణ , రవీందర్ రావు, కాడు రాం, రాజు యాదవ్, రాములు యాదవ్ , రామకోటి, మీసాల అంజయ్య , తనీష్ యాదవ్ ,రమేష్ గౌడ్ , మల్లేష్ యాదవ్ ఉన్నారు.

అతిథి అధ్యాపకుల ధరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు,ఇంగ్లీషు ,కంప్యూటర్ సైన్స్ ,డైరీ సైన్స్ సబ్జెక్టులను బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులలో పిజి లో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. జూలై 26 వ తేది సాయంత్రం 4 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంఎస్సి డైరిసైన్స్ అభ్యర్థులు లేనిచే దానికి సమానమై విద్యార్హత కలిగిన సబ్జెక్ట్ వారు ధరఖాస్తు చేసుకోవచ్చని ఇంటర్వ్యూ తేదిలను ధరఖాస్తు అభ్యర్థులకు ఫోన్ ద్వార తెలియజేయనున్నట్టు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఊరుకొండ : జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఊరుకొండ మండలం తిమ్మనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ గారి మాతృమూర్తి అకాల మృతి చెందారు. మండల నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్ర శేఖర్ పార్థివ దేహానికి పూలమాలవేసి.. శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగయ్య, ఆయూబ్ పాషా, శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మణరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వెల్దండ స్టేజి దగ్గర యెన్నం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ రావు తెలుసుకుని అక్కడికి వెళ్లి పరామర్శించారు.

టీడీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.

పెద్దకొత్తపల్లి : టీడీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టీడీపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పగడాల శ్రీనివాసులు అన్నారు. సోమవారంపెద్దకొత్తపల్లి మండలం పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామంలో కొల్లాపూర్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి గౌ శ్రీ డాక్టర్ పగిడాల శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. అందులో భాగంగా గ్రామంలోని ప్రజలకు గతంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసినటువంటి సేవలు ప్రజలకు తెలియజేస్తూ ఇంకా ముందు ముందు ప్రజలకు చేయబోయే అభివృద్ధి గురించి ప్రజలు తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేసి కొల్లాపూర్ కోటపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగర వేసేందుకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఆయన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కరపత్రాలను విడుదల చేశారు. ఆయన వెంట బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటినేని గోపాలకృష్ణ నాయుడు, కొల్లాపూర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉడత రామస్వామి యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ సుధాకర్, పెద్దకొత్తపల్లితెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైబూస్, చేన్నపురావుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగులయ్య, సాయిలు, కొనమోని సత్యనారాయణ, జగదీష్ గౌడ్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

హరితహారం లక్ష్యం నెరవేర్చుదాం : ఎంపీడీవో

వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తెలంగాణ హరిహర ఆహారం లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికారులు పనిచేయాలని వెల్దండ ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల,రాగాయిపల్లి, తిమ్మిలోని పల్లి గ్రామాలలో ఎంపీడీవో శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామాలలో ఈజీఎస్ ద్వారా నతుతున్న మొక్కలను పరిశీలించారు. ఎంపీడీవో వెంట ఉపాధి హామీ ఎపిఓ ఈశ్వర్ జి , ఈసీ దేవేందర్ గౌడ్ , కార్యదర్శులు స్వప్న , విష్ణు,మంజుల,నవీత ఉన్నారు.

మాణిక్ రావు ఠాక్రేను కలసిని జూపల్లి

కొల్లాపూర్ రూరల్ : మాణిక్ రావు ఠాక్రే గారితో మర్యాద పూర్వకంగా భేటీ అయిన మాజీ మంత్రి జూపల్లి గారు. హైద్రాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రేతో జూపల్లి కృష్ణారావు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి వివిధ అంశాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, పెద్దమందడి ఎంపీపీ మేఘా రెడ్డి,కుచకుల్ల రాజేష్ రెడ్డి,ఖిల్లా ఘనపూర్ సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి ,కౌన్సిలర్ బాలస్వామి ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి : ఎమ్మెల్యే

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఈరోజు రాష్ట్ర మంత్రి వర్యులు కేటియర్ జన్మదినం సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు వాహన చోదకులకు తన ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సు శిబిరాన్ని ప్రారంభించిన ట్రస్టు అధినేత ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి , డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి ..ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడనికి అయ్యే ఆన్లైన్ రుసుమును తమ ఎం జె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెల్లించనున్నట్టు తెలిపారు,మిగతా ప్రాసెస్ మొత్తం రవాణా శాఖ నియమ నిబంధనలకు లోబడే ఎంపిక చేసి డ్రైవింగ్ లైసెన్స్ యువతి యువకులకు వాహన చోదకులకు,అందజేస్తామని తెలిపారు, మా ట్రస్ట్ ద్వారా కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని యువతీ యువకులు వాహన చోదకులు,సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ధరకాస్తు ఫారాలు విడుదల చేసి యువతి యువకులకు ఆప్లికేషన్ ఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

29న దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ

నవతెలంగాణ - బిజినేపల్లి

ఈనెల 29వ తేదీన ఉమ్మడి పాలమూరు జిల్లాలో నిర్వహించ తలపెట్టిన దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా దళిత జర్నలిస్టు ల ఫోరం ప్రధాన కార్యదర్శి కరిగళ్ళ సుదర్శన్ దళిత జర్నలిస్టులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు బంగారయ్య మహేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

యువతకు మార్గదర్శి మంత్రి కేటీఆర్..

- కేటీఆర్ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ..
- కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సంబురాలు

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్ర యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమ వారం మంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేటీఆర్ జన్మదిన కేకులు కట్ చేశారు. అంతకుముందు ఎమ్మెల్సీ తన వాహన శ్రేణి ర్యాలీతో వచ్చి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నారా యణరెడ్డి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్,మాజీ ఎంపీపీ జయప్రకాష్, రైతు సమితి మండల అధ్యక్షులు భాస్కర్ రావు, టిఆర్ఎస్ నాయకులు జంగయ్య యాదవ్, సర్పంచులురామకృష్ణ,భిరయ్య, నాయకులు వెంకటయ్య యాదవ్, నారాయణ నాయక్ , రాజశేఖర్ , రాజు యాదవ్ , టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి అలీ , ఉప సర్పంచ్ రాజు , జక్కుల



శీను, రాం కోటి మల్లేష్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కేటీఆర్ జన్మదిన వేడుకలను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. .కార్యక్రమంలో కొల్లాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు.. నాయకులు. .కార్యకర్తలు.. అభిమానులు..పాల్గొన్నారు.

వంగూరు : కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా వంగూరు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులచే మొక్కలు నాటారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పునుంతల మండల టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జంపుల గణేష్, గ్రామ అధ్యక్షుడు మేడమోని శ్రీను, మదనాగుల జంగయ్య, అంతటి తిరుపతయ్య, (సిహెచ్.తిరుపతయ్య, మల్లయ్య) పాతుకుల రామచంద్రి, మొగిలి జంగయ్య, లింగమయ్య, బింగి పర్వతాలు, పోషాలు, గోపాల్, కృష్ణయ్య, నడిగడ్డ శ్రీను, హనుమంతు నాయక్, యువ నాయకులు ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య,(సిహెచ్.సుధాకర్, రాజు) ఆలూరి వెంకటేష్, తాండ్ర శేఖర్,బాలకృష్ణ,రాంప్రసాద్, సున్నం కుర్మయ్య, కొండల్, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పదర : టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 47వ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చౌరస్తా వద్ద బాణ సంచాల పేలుస్తూ, కేకును కట్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగపతి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీను, గ్రామ అధ్యక్షులు నారయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్ ముత్యాలు, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్, ఎంపిటిసిలు సునీత శ్రీను, ఎల్లమ్మ శ్రీను, నాయకులు పెద్దిరాజు యాదవ్, జీటి యాదవ్, ఎల్లయ్య, చింటూ, అజయ్, సచిన్, నిరంజన్, పాలేకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు





కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ -కందనూలు

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 19వ రోజు సమ్మెలో భాగంగా జోరువానలో నిరసన చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మండల ఎంపీడీవో ఆఫీస్ ముందు పంచాయతీ కార్మికులు అనంతరం నాగర్ కర్నూల్ మండల గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో నిరవధిక దీక్షను కొనసాగించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఖాజమైనుద్దీన్,, నాయకులు భాస్కర్ నాయక్,బాలమాషయ్య, మహేష్, బొజ్జమ్మ, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా రామకృష్ణ, రామకృష్ణ, కార్మికులు పాల్గొన్నారు,

వెల్దండ: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో 19వ రోజు సమ్మెలో భాగంగా దీక్షలు కొనసాగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విమల్ నాయక్ , యాదయ్య , లక్ష్మీనారాయణ , బుజయ్య , మైపాల్ నాయక్ యాదయ్య ,బాలయ్య పరమేష్ , పెద్దమ్మ నీలమ్మ , అనుష భారతమ్మ , భీమమ్మ యువ యువకులు నరేష్ , రాము నాయక్ సభ్యులందరూ పాల్గొన్నారు.

వంగురు : మండల కేంద్రము లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు మౌలానా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ బాల నారాయణ లక్ష్మయ్య రేణుక రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేశారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 19 రోజులుగా కొనసాగుతున్నాది. వెలుగొండ సర్పంచ్ కూన కురువమ్మ మన్యం వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు హను మంతు, యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు, స్వామి మైబూస్, మల్లేష్, సురేష్ ,కథాల్ ,శివ,చంద్రయ్య, శంకర్ కురుమయ్య ,దస్తగిరి శివ, శంకర్, రామచంద్రయ్య ,కృష్ణయ్య, లక్ష్మయ్య, మశన్న, చిట్టెమ్మ ,బంగారమ్మ, లక్ష్మి, వెంకటమ్మ ,భాగ్యలక్ష్మి ,చిన్నమ్మ ,నిర్మల పాల్గొన్నారు.

బల్మూరు : ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది.

కొల్లాపూర్ : మండల కేంద్రంలోని ఆర్డీఓ ఆఫీస్ దగ్గర గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 19వ రోజుకు చేరుకున్నది ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్ , కార్మికులు బాలస్వామి బాబు ఆసన్న సత్యం బాలరాజు ,మధు, చంద్రమ్మ ,లక్ష్మి ,ఎల్లమ్మ ,పరమేష్ ,కురుమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని రాష్ట్ర రైతు సంఘం కమిటీ నాయకులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో మండల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధికసమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకున్నది.జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు కొల్లాపూర్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పగిడాల శ్రీనివాసులు పాల్గొని సంపూర్ణ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొటినేని గోపాకృష్ణ నాయుడు,నాగర్ కర్నూల్ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఉడుత రామస్వామి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వి,సుధాకర్, పెద్దకొత్తపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పుల్లంది మైబూస్ , కొనమోని సత్యనారాయణ, చంద్రశేఖర్ ,జగదీష్ గౌడ్, నాగులయ్య, సాయిలు, పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతినిత్యం తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు బాలస్వామి, సంజన్న, ఆంజ నేయులు, తిరుపతమ్మ మల్లమ్మ, వెంకటమ్మ, ధార చెన్నయ్య, జంగయ్య, నారాయణ, కృష్ణయ్య, జ్యోతి, సావిత్రి,వెంకటయ్య పాల్గొన్నారు.

వంగుర్ / చారగొండ : మండల కేంద్రము లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి చారగొండ గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. లక్ష్మయ్య రాములు, కృష్ణయ్య, సాయిలు, దీప్లా నాయక్ పద్మ, సత్తయ్య ,లింగయ్య, మల్లయ్య, నర్మదా, గెలవమ్మ ,ముత్తయ్య ఉన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో పారిశు ధ్య కార్మికులు గత 19 గోజులుగా సమ్మెకు నిర్వహిస్తున్నారు. సోమవారం తెలంగాణ జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు, నాగర్ కర్నూల్ ఇన్చార్జ్ ముసలి శ్యాంప్రసాద్ రెడ్డి వారికీ మద్దతు తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.

'మణిపూర్ అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలి'

కొల్లాపూర్ : మణిపూర్ అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివ వర్మ అన్నారు.మండల కేంద్రంల చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ ,ఆవాస్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, రైతు సంఘం మండల కార్యదర్శి బాలపేరు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్ నాయక్, ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కార్తీక్ కెపిఎస్ మండలకార్యదర్శి బత్తిని రాజు పాల్గొన్నారు.

కందనూలు : బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ ఆఫీస్ నుండి ప్రభుత్వ అస్పత్రివరకు, ప్రభుత్వ హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాగర్ కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్,



అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కోశాధికారి ఆనంద్, బిఎస్పీ నాయకులు మడుపు నాగేష్ డిప్యూటీ సర్పంచ్, ఆర్.శివ శంకర్, బాల నాగులు, ఇమామ్, రావణ్, రాజు, మధు, అంజి, కృష్ణ, నాగరాజు, విష్ణు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు డి.రాముడు, గుడిపల్లి శ్రీకాంత్, రామకృష్ణలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మే నెల 4వ తేదీన మణిపూర్ లో జరిగిన సంఘటనను నిరసిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణం ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి బొమ్మలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాటం విష్ణు తేజ, అసెంబ్లీ అధ్యక్షుడు మునిస్వామి, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,ప్రధాన కార్యదర్శి పరమాల ప్రకాష్, కొల్లాపూర్ మండలాధ్యక్షుడు పోతుగంటి బాలకృష్ణుడు, పెంట్లవెల్లి మండలాధ్యక్షుడు బంకలి లక్ష్మణ్, చిన్నంబావి మండల అధ్యక్షుడు దేవని రాజు, పార్టీ సీనియర్ నాయకులు విధాత, బొల్లి కురుమయ్య, విష్ణు, దాసు, రాకేష్, దర్గా స్వామి పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో బీఎస్పీ మహిళ నాయకురాలందరూ కలిసి మణిపూర్ లో ఇద్దరి మహిళల పట్ల పట్టపగలు నగ్నంగా ఊరేగించిన ఘటనపై సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల నాయకురాలు సృజన ,మండల మహిళా నాయకురాలు వెంకటరమణ, విజయ, చిట్టెమ్మ, శాంతమ్మ, లక్ష్మమ్మ,రేణుక, నాగలక్ష్మి, మనమ్మ, ఎల్లమ్మ అలివేల, ఈదమ్మ , లలిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు 3రోజుల జిల్లా స్థాయి శిక్షణ

కంద నూలు : జిల్లా విద్యాశాఖ నాగర్ కర్నూల్ ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా జిల్లా స్థాయి లో 1నుండి 5 తరగతు లకు తెలుగు, ఆంగ్లం, గణితం విషయ బోధన ప్రణాళికలు మరియు అభ్యాస పుస్తకాల పైన తేదీ 24.07.2023 నుండి 26.07.2023 వరకు 3రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికిజిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కనీస సామర్థ్యాలతో పాటు సబ్జెక్టు వారి తరగతి వారి అభ్యసన ఫలితాల సాధనను దృష్టిలో పెట్టుకుని ఈ శిక్షణ కార్యక్రమం రూపొందించారు. అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ అయిన శ్రీ ఎండి షర్ఫుద్దీన్ , జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మరియు స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ మురళీధర్ రెడ్డి, వివిధ విషయ నిపుణుల బృందం మరియు అన్ని మండలాల నుండి డిఆర్పీలు పాల్గొన్నారు.

నల్లమల వాసికి గ్రాండ్ స్లామ్ అవార్డు

నవతెలంగాణ- పదర

ఇన్స్యూరెన్స్ రంగంలో అతి ప్రతిష్టాత్మకమైన గ్రాండ్ స్లామ్ అవార్డు (2022-23) కు సంబంధించిన అవార్డుకు నల్లమల్ల నల్లమల ప్రాంతం పదర మండల కేంద్రానికి చెందిన ఇన్స్యూరెన్స్ నిపుణులు ఎడ్మ శ్రీను యాదవ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం సింగపూర్ దేశంలో ఆ సంస్థ ఏజెన్సీ బిజినెస్ హెడ్ ప్రశాంత్ పైడిషెట్టి చేతుల మీదుగా గ్రాండ్ స్లామ్ అవార్డును అందుకున్నారు .. తనకు అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ రమేష్ లంక, ఏరియా హెడ్ ఎస్ వీఎస్ కిషోర్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ రమ్య అన్నేఎబీఎం దొడ్డి విద్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూములు మంజూరు చేయాలి.

వంగూరు : ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే డబల్ బెడ్ రూములు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు చింత ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమ వారం వంగూరు మండలంలోని రంగాపూర్ తండా గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలతో వారిని అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు ఇల్లు లేని వారు పరిస్థితి ఏంటి అని వారి యొక్క స్థితిగతులు జీవనం విధానంపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి పెట్టి వెంటనే వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హరిజనులు గిరిజనులు వంగూరు మండలంలో వెనకబడి చాలా కుటుంబాలు ఉన్నాయని ఎమ్మెల్యే సర్వే నిర్వహించి వీరికి తగు న్యాయం చేయాలని వారు కోరారు. హనుమ లక్ష్మి చక్రి చందు ధర్మ శంకర్ కేశవులు ఆలియా తదితరులు ఉన్నారు.

ఊరుకొండ ఎస్సైగా లెనిన్..

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహించిన నరేష్ అది కొద్ది కాలంలోనే శాంతినగర్ కి బదిలీ కాగా.. జడ్చర్ల పట్టణంలో విధులు నిర్వహించిన డీ.లెనిన్ సోమవారం విధులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై లెనిన్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ఊరుకొండ మండలంలో మొదటినుండి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు రెండు మూడు నెలలు విధులు నిర్వహించిన అనంతరం బదిలీపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల రుణాలు ఇవ్వాలి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రజక వృత్తిదారులకు పేదలకు జీవో నెంబర్ 5 ప్రకారం అప్లై చేసుకున్న ప్రతి ఒక్క రజకునికి లక్ష రూపాయల స్కీంని వర్తింపజేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. కొత్ర నవీన్ కుమార్ అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం వెంటనే చేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నూతనంగా మంజూరైన మాడ్రన్ దోబి గాడికి రెండు కోట్ల రూపాయలు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఇక్కడ ఉన్న మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, స్థానికంగా గతంలో ఉన్న ధోబి గాడి దగ్గర చెత్తను తొలగించాలన్నారు. నూతన ధోబి గాడి కోసం ప్రభుత్వం ఒక ఎకరా భూమిని కేటాయించాలన్నారు. ఉచిత విద్యుత్ మీటర్లను పెండింగ్లో ఉన్న మీటర్స్ ఇవ్వాలి విద్యుత్ బిల్లులు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పట్టణ రజక సంఘం అధ్యక్షులు శివ, ప్రధాన కార్యదర్శి దినేష్ ,ఉపాధ్యక్షులు బన్నూరు శేఖర్ ,కోశాధికారి పి నరసింహ ,కొత్ర శేఖర్ ,దుడిమి మల్లేష్ ,సింగరాజు, శ్రీను, నాగరాజు ,అంజనేయులు బాలస్వామి, శంకర్, గుడిపల్లి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

తెగుల్ల నివారణకు పిచికారి అవసరం..

నవతెలంగాణ - వెల్దండ

పత్తి ,మొక్కజొన్న , జొన్న పంటలను ఆశిస్తున్న చీడపురుగుల నివారణకు పిచికారి అవసరమని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలో పత్తి ,మొక్కజొన్న , జొన్న పంటలను పరిశీలించారు. పత్తి పంటను ఆశించిన ఎర్ర తెగులు నివారణకు 191919 మందులను లీడర్ కు 10 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని సూచించారు. మొక్కజొన్న , జొన్న పంటలను ఆశిస్తున్న కాండంతో నివారణకు గుళికలు వేయాలని పేర్కొన్నారు. జిల్లా అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి మంజుల , గ్రామ విస్తరణ అధికారి సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా తుమ్మల రేవంత్ రెడ్డికి సన్మానం..

నవతెలంగాణ - వెల్దండ

పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వెల్దండ మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ తుమ్మల రేవంత్ రెడ్డి ని సోమవారం ఎంపీడీవో శ్రీనివాసులు , కార్యాలయ అధికారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ప్రతి ఉద్యోగికి న్యాయం చేసేందుకు పోరాటాలు చేస్తానన్నారు. న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యోగులను కలుపుకొని ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీత, సూపర్‌డెండెంట్ మోహన్ లాల్ , పంచాయతీ కార్యదర్శి ఫయాజ్ తదితరులు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శం..

కందనూలు :నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి,వారికి మొత్తం 225 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబందించిన 111 మంది లబ్దిదారులకు 65 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులు.అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గారి దంపతులు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరంతరం కొనసాగిస్తున్న కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకంలో భాగంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు సంబంధించి వారికి మొత్తం 225 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,అలాగే 111 మంది లబ్దిదారులకు 65 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,డీసీసీబీ డైరెక్టర్ శ్రీ జక్క రఘునందన్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద భీమా చెక్కుల పంపిణీ

పెద్దకొత్తపల్లి : మండలం పరదిలోని చంద్రకల్ గ్రామానికి చెందిన పుట్ట మహేశ్వరీ, ప్రమాద వశత్తు పాము కాటుతో మరణించారు. అలాగే ముష్టిపల్లి గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించాడు. వీరు కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకోవడం వలన వారికి కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ప్రమాద భీమా పథకంద్వారా మంజూరైనా 2లక్షల చెక్కు లను బాధిత కుటుంబానికి సోమవారం టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల సేవాదళ్ అధ్యక్షులు శ్రీను ,చంద్రకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు పుట్ట స్వామి ,ఆదిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు రామస్వామి చౌదరి, చంద్రకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బాబా ,శివశంకర్,శివ చారి ,రామారావు ,రాజల్ రావు ,మల్లేష్ ,శివ, పాల్గొన్నారు.

26న నామాల బాలస్వామి సంస్మరణ సభ

నవ తెలంగాణ - అచ్చంపేట



26న కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో నామాల బాలస్వామి సంస్మరణ సభ నిర్వహించబోతున్నామని కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. జూలై 17 కారంచెడు నుండి ,ఆగస్టు 6 చండూరు వరకు దళిత మృత వీరుల సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. అందులో భాగంగానే అచ్చంపేటలో నామాల బాలస్వామి సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ లక్ష్మణ్, టీ పిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజమౌనీ భూషణ్ , కుల నిర్మాణ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూ రం అభినవ్, రాష్ట్ర అధ్యక్షులు జయరాజ్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి దళిత సంఘాలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు ,ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు, అంబేద్కర్ , పూలే యువజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు మంతటి పర్వతాలు , సుల్తాన్ , సురేష్, అనంతరాములు, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
మంగళవారం 25 జులై 2023

అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



నర్వ : నర్వ పీఏసీఎస్‌లో రైతులకు సంబంధించిన ట్రాన్స్పోర్ట్ డబ్బు లలో జరిగిన అవకతవకలపై సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు నర్వ బీజేపీ మండల అధ్య క్షులు ఎం రవీందర్ రెడ్డి తెలిపారు. నర్వ సొసైటీ పరిధిలో గత మూడు సంవత్స రాలుగా కొనుగోలు చేసిన వరి ధాన్యానికి సంబ ంధించిన రవాణా డబ్బులను రైతులకు ఇవ్వకుండా పాలకవర్గ సభ్యులు, సిబ్బంది కుమ్మక్కై దాదాపు రూ.40 లక్షలు దుర్వినియోగం చేశారని పేర్కొ న్నారు. అట్టి డబ్బులను ఎప్పటికప్పుడు రైతులకు చెల్లించాల్సి ఉన్నది.కానీ ఇంతవరకు ఒక్క రైతుకు కూడా పైసా ఇవ్వకుండా కాజేసిన వారిపైన విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు సంబంధించిన డబ్బులను రైతులకు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. నాయకులు అయ్యన్న, నరేందర్‌రెడ్డి, అంజనేయులు, ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ ఫజల్, కృష్ణయ్య, నాగిరెడ్డి, నరసింహ గౌడ్, ఆర్మీ హనుమంతు, మెట్ల నరేందర్ రెడ్డి, సద్దలి అంజిరెడ్డి, రమేష్, గడ్డం నరసింహ ఆటో, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



జోగులాంబ గద్వాల : మణిపూర్‌లో క్రైస్తవులపై, చర్చీలపై హింసాత్మకమైన దా డులకు నిరసనగా గద్వాల జిల్లాలోని క్రైస్తవులు సోమవారం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని సంఘీ భావం తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలో పట్టణ ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య , ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గద్వాల యూత్ మండలఅధ్యక్షుడు వేణు,క్రైస్తవ సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మద్దతు..

మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట శాంతి ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అలెగ్జాండర్, జిల్లా జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ , సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు కిఫాయత్, జిల్లా జనరల్ సెక్రెటరీ మజీద్, ధరూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు.

క్రైస్తవులపై దాడులను నిరసిస్తూ ర్యాలీ..



ధరూర్ : మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న హింసకాండ, దాడులను నిరసిస్తూ క్రైస్తవులు సోమవారం మండల కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా శాంతి ర్యాలీ నిర్వహించి అనంతరం వైఎస్సార్ చౌరస్తాలో మణిపూర్ హింసా కాండకు బలైపోయిన ఆడపడుచుల విషయమై పాస్టర్లు నరేష్ పాల్, కృపరాజ్, ప్రభాకర్, అబ్రహం, సురేష్, రూబేన్‌లు మాట్లాడారు. క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అక్కడి ప్రభుత్వాలు నియంత్రించలేకపోతున్నాయని అన్నారు. మణిపూర్ సంఘటనతో యావత్ భారతదేశం అంతా రోడ్లపైకి వచ్చేలా... చేసిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. మతాల పేరుతో అక్కడి ప్రభుత్వాలు క్రైస్తవులను హింసిస్తున్నాయని, క్రైస్తవులంతా ఒక్కసారి శాంతిని వీడితే ఏమవుతుందో గుర్తుకు తెచ్చు కోవాలని అన్నారు. మహిళలు, యువతులను టార్గెట్ చేసి వాళ్లను నగ్నంగా రోడ్లపై ఊరేగించడం అన్యాయం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు.అనంతరం వైఎస్సార్ చౌరస్తా నుంచి తాహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాహసీల్దార్ నరేష్‌కు వినతి పత్రం అందజేశారు.

పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన



ఊట్కూర్ : మండలంలోని ఎడవల్లి పులిమామిడి గ్రామాల్లో ఎన్నికల సెక్టోరియల్ మండల అధికారి కాళప్ప సోమవారం పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, కరెంట్ తదితర మౌలిక వసతులపై పరిశీలించి బీఎల్‌ఓలతో సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఎల్ ఓ లు , పంచాయత్ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల భాషలోనే జాషువా కవితలు

- జిల్లా నోడల్ అధికారి హృదయ రాజు



అలంపూర్ : కవితల ద్వారా సమాజాన్ని చైతన్యం చేయడానికి గుర్రం జాషువా ఎంతో కృషి చేశారని, ఆయన సాహిత్యం సామాన్యులకు అర్థమయ్యే విధంగా రాశారని జిల్లా నోడల్ అధికారి హృదయ రాజు తెలిపారు. సమ సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమ వారం జూనియర్ కళాశాలలో కవి కోకిల గుర్రం జాషువా 52వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో గుర్రం జాషువా వివక్షతలకు గురైన చాలెంజిగా తీసుకొని చిత్కారాలు కలిగిన చోటే సత్కారాలను పొందారని గుర్తు చేశారు. కవి కోకిల, కవి చక్రవర్తి, పద్మభూషణ్, గండపెండెరం బిరుదులతో పాటు విశ్వ నరుడను నేను అని ప్రకటించుకున్న ఏకైక కవి చక్రవర్తి గుర్రం జాషువా అని తెలిపారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యా విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. సమాజం చైతన్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అందుకు చదువు ప్రధానంగా ఉపయోగ పడుతుందన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి గుర్రం జాషువా రాసిన పద్యాలను విద్యార్థులకు వివరించారు. పదవ తరగతి ఫలితాల్లో 10/10 సంపాదించుకొని కలెక్టర్ చేత అభినందనలు అందుకోవాలని గురుదేవ్ పాఠశాల కరస్పాండెంట్ కే నందు విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సమ సమాజ సేవ ట్రస్ట్ ద్వారా బహుమతులను అందజేశారు. పదవ తరగతిలో మొదటి బహుమతి గురుదేవ్ పాఠశాల విద్యార్థిని రస్మిత, రెండో బహుమతి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రజ్ఞ శ్రీవల్లి, శారదా కాన్వెంట్ విద్యార్థి మహమ్మద్ సైఫ్, ఇంటర్మీడియట్లో మొదటి బహుమతి చరిత (ఎంపీసీ) గ్రూప్,రెండో బహుమతి రిషిత (బైపిసి) బహుమతులను అందు కున్నారు. ఈ కార్యక్రమంలో సమసమాజ సేవా ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు,సభ్యులు ఆశన్న, రాజు, వెంకటస్వామి, జాన్సన్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

కేవీపీఎస్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జీ.రాజు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న, కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, నాగరాజు, అయ్యప్ప, మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దహనం

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సోమ వారం ప్రధానమంత్రి దిష్టిబొమ్మను సీపీఎం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సంద ర్భంగా సీపీఎం మండల కార్య దర్శి ఉడుమలగిద్ద గోపాల్ మాట్లా డుతూ మణిపూర్ ఘటనకు బాధ్యత వహించి ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మణిపూర్ ఘటనల్లో మహిళలను వివస్త్రాలను చేసి అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతున్న వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్, జోషి హనుమంతు, అరుణ్, నర్సిములు,బీంశప్ప, వెంకటప్ప,శ్రీనివాస్, దొబ్బలి బుగ్గప్ప పాల్గొన్నారు.

త్వరలో భరోసా సెంటర్ ఏర్పాటు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : త్వరలో జిల్లాలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీవింగ్ అడిషనల్ డీజీపీ శిఖగోయల్ ఆయా జిల్లాల ఎస్పీలతో మహిళల రక్షణ, బాధిత మహిళల ఆత్మస్థైర్యం పెంచి మెరుగైన జీవవిధానానికి భరోసా కల్పించడానికి జిల్లా పరిధిలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయాలని వీసీ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో నూతన భరోసా సెంటర్ ఏర్పాటు కోసం కలెక్టర్ స్థలాన్ని కేటాయించడం జరిగిందని, అక్కడ భరోసా సెంటర్ భవనాన్ని నిర్మించేంతవరకు ప్రైవేట్ బిల్డింగ్ చూసి త్వరలో మహిళలు, బాలలు, బాధిత మహిళల కోసం త్వరలో జిల్లాలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు , డీఎస్పీ లు కే సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్లు కీలకం

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సోమవారం ఐడీ ఓ సీ కార్యాలయ ఆవరణలో ఓటర్లకు ఓటింగ్‌పై అవగాహన, సంచార ప్రదర్శన వాహన్నాన్ని కలెక్టర్ జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకునేలా స్వీప్ కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో శాసనసభా నియోజకవర్గాల వారీగా సంచార రథాల (మొబైల్ వాహనాల) ద్వారా గ్రామ గ్రామాన రోజు విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అధిక ప్రాధాన్యత ఉందని,ఓటు హక్కు నిర్భయంగా వినియో గించుకొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పిస్తోందని తెలిపారు. ఓటు హక్కు నమోదు అయింది.. లేనిది గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ సహాయకుల ద్వారా తెలుసుకోవాలని, ఓటు హక్కు లేని వారు వెంటనే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచి ంచారు. 2023 అక్టోబర్ 01వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన వారంతా ఓటర్ జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈవీఎంల పనితీరుపై అవగాహన కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఐడీఓసీ, ఆర్‌డీ ఓ కార్యాలయంలో , నియోజకవర్గ కేంద్రాల తహసీల్ కార్యాలయంలో అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేసి నట్లు వివరించారు. ఏ గ్రామానికి వేళ తున్నారో ముందు రోజు ఆ గ్రామం లో టామ్ టామ్ ద్వారా తెలపాలని, ప్రజలు ఈ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవడంతో పాటు ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరుపై అవగాహన, ఎమైన సందేహాలుఉంటే నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వరలక్ష్మి , డిప్యూటీ తహ సీల్దార్ సత్యనారాయణ , సురేష్ , సూపరింటెండెంట్ మదన్ మోహన్ , డీపీఆర్ ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


జోగులాంబ గద్వాలలో..


నారాయణపేటటౌన్‌లో..

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి ..

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీ ఓసీలో ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 120 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. వీటిలో ఆసరా పింఛన్‌కు సంబంధించి 15 దరఖాస్తులు, భూ సర్వే కు సంబంధించి 3 దరఖాస్తులు , భూ సమస్యలు , తది తర సమస్యలపై 102 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఏ శాఖల్లో ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయనే వివరాలను వెల్లడిస్తూ, వాటన్ని ంటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు. ప్రజావాణి దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై ఫిర్యాదు దారులకు తప్పనిసరిగా సమాచారం తెలియ జేయాలని, ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, ఆర్ డీఓ చంద్రకళ,అధికారులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజా సమ స్యల సత్వర పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ను ంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజా వాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదినం

- కేక్ కట్ చేసిన నాయకులు
- అన్నదానం
- రోగులకు పండ్ల పంపిణీ
- విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ


జోగులాంబ గద్వాలలో..

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక ,ఐ.టీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించి స్వయంగా ఎమ్మెలే, చైర్మన్ వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు, నేటి యువ తరానికి స్ఫూర్తి ప్రదాత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు కేటీఆర్ జన్మది నం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టి ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న వారి బంధువులకు అన్నదానం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కేటీఆర్ భవిష్యత్‌లో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టై శ్వర్యాలతో, ప్రజా సేవాలో నిరంతరం ఉండా లని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నాగిరెడ్డి, శ్రీను, దౌలు,కృష్ణ మహేష్, శ్రీమన్నారాయణ, నరహరి గౌడ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గద్వాల టౌన్ అధ్యక్షుడు గోవిందు, మండల అధ్య క్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, బీఆర్ఎస్ నాయకులు, రామకృష్ణ శెట్టి, జనార్ధన్ రెడ్డి, రిజ్వాన్, మోబిన్, కురుమన్న, పవన్ యాదవ్ , పరశురాముడు , కృష్ణ, , హనుమంతయ్య ,వీరేష్ కె.టి దొడ్డి మండల యూత్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ధరూర్ మండల యూత్ ఉపాధ్యక్షుడు జాంపల్లి భరతసింహా రెడ్డి,లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవ స్థానం ట్రస్ట్ సభ్యులు, సూపరిం టెండెంట్ డాక్టర్ కిషోర్ , వైద్యులు, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ

అయిజ: అలంపూర్ ఎమ్మెల్యే వీ ఎం. అబ్రహం, రాష్ట్ర యువజన నాయ కుడు వీఎం అజయ్ సూచన మేరకు.. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధ్య క్షుడు ఎం మల్లికార్జున ఆధ్వర్యంలో ఐజ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో కేక్ కట్ చేశారు. అనంతరం 10 వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ధర్మకర్త ఎక్లాస్‌పుర్ ఆంజనేయులు, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అశ్వ మారెప్ప, సింగిల్ విండో డైరెక్టర్ హుసేన్ , అయిజ మాజీ కౌన్సిలర్ మహేంద్ర,ఉప్పల ఉపసర్పంచ్ తిమోతి, వేనిసోంపురం మాజీ సర్పంచ్ శివన్న, కేశవరం ఊరుకుందు, బీ ఆర్ ఎస్ యువజన విభాగం జిల్లా సమన్వయ కర్త చిన్న యాదవ్, బీ ఆర్ ఎస్వీ నాయకులు వీరేష్ ,అనిల్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.


అయిజలో..

జగదీష్, ఆలేనూరు వినోద్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమూద్ అన్సారి, సర్వరాజ్ అన్సారి, అస్సుద్దిన్ మీరా,యూత్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, రఘు పోసల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఎంపీపీ చాంబర్ లో సోమవారం బీ ఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణరెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవిండ్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి , ప్రధాన కార్యదర్శి శివరామరాజు , అధికార పార్టీ ప్రజాప్ర తినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


నారాయణపేటటౌన్‌లో..

ఘనంగా మంత్రి జన్మదినం ..

నారాయణపేట టౌన్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను వీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, ఏఎంసి చైర్ పర్సన్ ముసటి జ్యోతి రాజు , కౌన్సిలర్లు బండి రాజేశ్వరి శివకుమార్ రెడ్డి, ,శిరీష చెన్నారెడ్డి, తిరుతమ్మ, జొన్నల అనిత సుభాష్, సరిత సతీష్ గౌడ్, కతలప్ప సీనియర్ నాయకులు సరేఫ్ నాగరాజు, కే సుదర్శన్ రెడ్డి, శేఖర్ రెడ్డి,సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, కన్న

నర్వ : మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను నర్వ మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలీలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలకేంద్రంలోని రామాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో టీఆర్ఎస్ గెలవాలని కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఎంపీపీ జయరాములు, వైస్ ఎంపీపీ వీణావతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, రైతు బంధు మండల అధ్యక్షుడు చిన్నయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దండు అయ్యప్ప, డాక్టర్ వెంకటేశ్వరరావు, వీ.హనుమంత్ రెడ్డి, డీ. శంకర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్రిష్ణ : మండలకేంద్రంలో మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని క్షీరాలింగేశ్వర మఠం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయప్ప గౌడ, రాధమహదేవ్, దేవేంద్రప్ప, జయ లక్ష్మి , తిప్పయ్య నాయకులు శివరాజ్ పాటిల్, నాగ ప్ప, నరసింహారెడ్డి, గోనపెట్టే వెంకటేష్, శంకర్, లిం గప్ప తదితరులు పాల్గొన్నారు.


నర్వలో..


క్రిష్ణలో..



చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

ధన్వాడ : ఆగస్టు 4న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం, తదితర కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పీ. రామాంజనేయులు ,ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బోయిన్పల్లి రాము మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న ప్రతి భవన నిర్మాణ, తదితర నిర్మాణ రంగ కార్మికులకు రూ.6వేల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహజ మరణానికి లక్ష నుంచి రూ. 5 లక్షలకు పెంచాలని, ప్రమాద మరణానికి ఆరు లక్షల నుంచి పది 10లక్షలకు పెంచాలన్నారు. డెలివరీ , మ్యారేజ్ గిఫ్ట్‌ను లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గత మే డే సందర్భంగా కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు భావన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇచ్చి హామీ నిలబెట్టుకోవాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల భవన నిర్మాణ, తదితర కార్మికులు ఆగస్టు 4న చలో హైదరాబాద్ కార్మిక గర్జనలో వేలాదిగా కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హెసాకలి , జనరల్ సెక్రెటరీ నరసింహ , భారత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఐదు దరఖాస్తులు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెం టనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 5 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలి పారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళల నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

సమస్యలను నిర్భయంగా తెలియజేయండి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : బాదితులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఎస్పీ కె. సృజన ప్రజావాణికి వచ్చిన ప్రజలకు సూచించారు. సోమవారం ప్రజావాణి లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చిన 11 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. వారి సమస్యలను విన్న ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా వైర్లెస్ సెట్లోలో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సున్నితమైన అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో కౌన్సెలింగ్ నిర్వహించాలని, భూములకు సంబంధించిన సివిల్ ఫిర్యాదులు కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు ఫిర్యాదు దారులకు తెలియజేయాలని సూచించారు. చీటింగ్‌కు సంబంధించి రెండు, భూ వివాదాలకు సంబంధించి రెండు, గొడవలకు సంబంధించి రెండు, ఆస్తి వివాదంకు సంబంధించి ఒకటి, ఇతర అంశాలకు సంబంధించి నాలుగు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

వాహనాలకు వేలం

నారాయణపేట టౌన్ : జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుర్తింపు లేని వాహనాలకు సోమవారం వేలం వేశారు. మొత్తం 33 వాహనాలకు గాను రూ.178,500/-లకు హైదరాబాద్ కు చెందిన బషీర్ అనే వ్యక్తి వేలం ద్వారా వాహనాలను దక్కించుకున్నారు. వేలం ద్వారా వచ్చిన మొత్తంను ప్రభుత్వ ఖాతాలో జమ చేయాలని అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఎంటీఓ ఆర్ఐ కృష్ణయ్యలకు సూచించారు. ఈ కార్యక్రమంలోడీసీఆర్బీ డీఎస్పీ.వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐ కృష్ణయ్య పాల్గొన్నారు.